ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పెద్దపల్లి

జిల్లా వార్తలు

5★

మంగళవారం 14 అక్టోబరు 2025

సరస్వతీ నిలయంగా మంథని అభివృద్ధి చేస్తా

- రూ. 45 కోట్లతో మంథనికి నూతన ఏటీసీ మంజూరు
- రూ. 10 కోట్లతో వివిధ కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథని, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మంథని నియోజకవర్గాన్ని సరస్వతీ నిలయంగా మార్చడానికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో డివిజన్‌లోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాలకు చెందిన 87 సీఎంఆర్ఎఫ్, 38 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు సోమవారం మంత్రి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ. 45 కోట్లతో మంథనిలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంథనిలో ఏటీసీ సెంటర్‌ను ప్రారంభిస్తామన్నారు. ఇటీవల కాటారంలో రూ. 35 కోట్లతో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా ఐటీఐ కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. ఏటీసీ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఏటీసీ సెంటర్లలో చదివే విద్యార్థులకు నెలకు రూ. 2 వేలు స్కాలర్‌షిప్ అందిస్తామని సీఎం ప్రకటించారన్నారు. ఏటీసీల సెంటర్ల ఏర్పాటు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీతోపాటు రైతు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. తాజాగా ఏటీసీ సెంటర్లతో సరస్వతీ నిలయంగా తీర్చిదిద్దుతామన్నారు. కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేశామన్నారు. అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణం కోసం రూ. కోటి, కాపు భవన నిర్మాణానికి రూ. 60 లక్షలు, మదున పోచమ్మ ఆలయ అభివృద్ధికి రూ. 25 లక్షలు, వినాయక మండపం కోసం రూ. 10 లక్షలు, మహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి రూ. 10 లక్షలు, చిన్నయ్య-పెద్దయ్య ఆలయానికి రూ. 10 లక్షలు, మహిళా భవనానికి రూ. 50 లక్షలు, రిటైర్డు ఉద్యోగుల రిక్రియేషన్ కోసం రూ. 50 లక్షలు కేటాయించామన్నారు. ప్రతి కమ్యూనిటీ వారు కమిటీలు ఏర్పాటు చేసుకొని భవనాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్లు కుడుదుల వెంకన్న, వైనాల రాజు, ఈఆర్సీ మెంబర్ శశిభూషన్‌కాచే, మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, ఆర్టీవో మెంబర్ మంథని సురేష్, కాంగ్రెస్ నేతలు సెగ్గెం రాజేష్, ఆర్టీవో సురేష్, తహసీల్దార్ కుమారస్వామిలు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఈ నెల 16న జాబ్ మేళా

పెద్దపల్లి కల్చరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఈనెల 16న అపోలో ఫార్మసీ సంస్థలో ఉద్యోగాలు కల్పించడానికి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో ఫార్మసీ సంస్థలో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసి అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ పోస్టులు 50 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, జిరాక్స్‌లతో ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని రూమ్ నంబర్ 225లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. అలాగే 18-35 ఏళ్ల లోపు ఉండాలని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీఫార్మసీ, ఫార్మసి డిప్లొమా ఉండాలని, ఫార్మసి అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలన్నారు. వివరాలకు 8247656356, 7207917714, 8985336947, 8121262441 నంబర్‌లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

పారామెడికల్ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): సింగరేణి మెడికల్‌కళాశాలకు అనుబంధంగా ఉన్న పారామెడికల్ కోర్సుల ప్రవేశానికి ఈ నెల 28లోపు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్‌సైన్స్ ప్రిన్సిపాల్ హిమబిందు ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ పారా మెడికల్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసిందని, పారామెడికల్ డిప్లొమా కోర్సుల్లో డీఎంఎల్‌టీలో 30సీట్లు, డయాలసిస్‌లో 30 సీట్లు భర్తీ చేయడానికి ఇంటర్ బైపీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బైపీసీ విద్యార్థులు లేని సందర్భంలో ఎంపీసీ విద్యార్థులకు అవకాశం ఇస్తామని తెలిపారు. ఈనెల 28 సాయంత్రం 4గంటలలోపు సిమ్స్ మెడికల్ కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని, అదనపు సమాచారం కోసం పారామెడికల్ బోర్డు వెబ్ సైట్‌ను సందర్శించాలని సూచించారు.

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు

కోల్‌సిటీ, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): ఈ నెల 21న పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు సీపీ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఈ పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను ఈనెల 28వ తేదీలోగా సమర్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. కమిషనరేట్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విజేతలకు బహుమతులు అందజేస్తామని, వ్యాసరచన అంశం డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్‌కు ఏవిధంగా దూరంగా ఉండాలనే అంశం ఉంటుందని, పేరు, విద్యార్హత, ఇతర వివరాలు నమోదు చేయాలని, వ్యాసాన్ని పేపరుపై రాసి దానిని ఇమేజ్ లేదా పీడీఎఫ్ ఫార్మాట్‌లో "https://forms.gle/jaWLdt2yhNrMpe3eA" అప్‌లోడ్ చేయాలని కోరారు.

అందమైన అక్షరం

- చేతి రాత మార్చేందుకు ప్రత్యేక శిక్షణ
- దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించిన అక్షర్ సంస్థ
- ఆసక్తి చూపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

7

డీసీసీ పదవికి పోటాపోటీ..!

- మూడు నియోజకవర్గాల నుంచి పోటీ పడుతున్న నేతలు
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెరిగిన డిమాండ్
- నేడు మంథనిలో డీసీసీ పరిశీలకుల సమావేశం



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటాపోటీ నెలకొన్నది. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ డీసీసీ పదవికి డిమాండ్ ఏర్పడింది. మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పలువురు నాయకులు ఆ పదవిని దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వడంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలపై దృష్టి సారించింది. ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులను ఈ నెలాఖరులోగా భర్తీ చేయాలని నిర్ణయించింది. డీసీసీ పదవి ఆశించే వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం ఏఐసీసీ జిల్లా పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే టీ.జగ్గారెడ్డి, ఎండి ఖాజా ఫక్రుద్దీన్, డాక్టర్ కేతూరి వెంకటేష్, డాక్టర్ గిరిజా శేఖర్‌లను నియమించింది. వీరు మంగళవారం మంథనిలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అందరి అభిప్రాయాలను వీరు సేకరించనున్నారు. ప్రస్తుతం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ వ్యవహరిస్తున్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఈర్ల కొమురయ్య పని చేశారు. 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాలతో పాటు ధర్మపురి నియోజకవర్గం నుంచి కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపొందారు. 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోను పెద్దపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే సంస్థాగత ఎన్నికలను నిర్వహించాలని పార్టీ భావిస్తున్నది. అందులో భాగంగా డీసీసీ అధ్యక్షుల (మిగతా 8వ పేజీలో)

మంత్రి ఆశీస్సులపైనే ఆశలు

మంథని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సుల కోసం ఆ పార్టీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన ఆశీస్సులు ఎవరికి లభిస్తే వారే డీసీసీ అధ్యక్షులుగా నియామకం అవుతారని జిల్లా కాంగ్రెస్ పార్టీలో చర్చ జరుగుతున్నది. శ్రీధర్‌బాబుతో పాటు, ఎమ్మెల్యేలు విజయరమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాని పర్తి భానుప్రసాదరావును కలుపుకొని పోయి పార్టీని ఏకతాటిపై నడిపించే నాయకుడికే డీసీసీ పదవి కట్టబెట్టాలని పార్టీ భావిస్తున్నది. జిల్లా ఏర్పాటైన తర్వాత తొలిసారిగా డీసీసీ పదవి పెద్దపల్లి నియోజకవర్గానికి దక్కగా, రెండోసారి రామగుండం నియోజకవర్గానికి దక్కింది. ఈసారి మంథని నియోజకవర్గానికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే ఆ నియోజకవర్గం నుంచి శ్రీధర్ బాబు మంత్రి హోదాలో, వారి సోదరులు దుద్దిళ్ళ శ్రీను బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈ పదవి కూడా ఆ నియోజకవర్గానికే దక్కే అవకాశాలు ఉన్నాయి. బీసీ నాయకులకే డీసీసీ పదవిని కట్టబెడితే పార్టీపరంగా కలిసి వస్తుందని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ పార్టీ ఎమ్మెల్యేలకు డీసీసీ పదవులను కట్టబెడితే మాత్రం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఆ పదవి వరించే అవకాశాలు లేకపోలేదు.

పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం



సిబ్బందికి కిట్‌ను అందజేస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

కోల్‌సిటీ, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా చెప్పారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ సిబ్బందికి చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఉలెన్ జాకెట్, కాటన్ టీషర్టు, రెయిన్ కోటు, హవర్ సాక్స్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల దృష్ట్యా పోలీసులు శ్రమతో కూడిన విధులు నిర్వహిస్తున్నారని, వారు ఆరోగ్యంగా ఉండడంకోసం దుస్తులను అందించినట్లు చెప్పారు. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు సీపీ చెప్పారు. అడిషనల్ డీసీపీ(అడ్మిన్) శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, శేఖర్ పాల్గొన్నారు.

మద్యం టెండర్లకు అరకొర దరఖాస్తులు

- ఇప్పటి వరకు 74 దరఖాస్తులు దాఖలు
- చివరి రెండు రోజుల్లో పెరగనున్న దరఖాస్తులు
- మున్సిపాలిటీల్లో వైన్స్ షాపు ఎక్కడైనా పెట్టుకోవచ్చు
- ఈనెల 18వ తేదీతో ముగియనున్న గడువు



సిరిసిల్లలో ధర్నాచేస్తున్న కార్మికులు నాయకులు

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వైన్ షాపు టెండర్లకు నోటిఫికేషన్ విడుదలై 15 రోజులు దాటినా అరకొరగానే దరఖాస్తులు వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది. దీంతో 2025-2027 సంవత్సరానికి గాను కొత్త లైసెన్సుల జారీకి ప్రభుత్వం గత నెల 25న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ మరునటి రోజు నుంచే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. జిల్లాలో 74 మద్యం షాపుల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించారు.

మున్సిపాలిటీ పరిధిలో లక్కీ డ్రాలో ఎంపికైన వైన్స్ షాపు నిర్వాహకులు వార్డులు తేడా లేకుండా ఎక్కడైనా షాపు ఏర్పాటు చేసుకునే అవకాశం ఈసారి అబ్కారీ శాఖ కల్పించింది. గ్రామాల్లో నేషనల్ హైవేలు ఉంటే 220 మీటర్ల దూరంలో షాపు ఏర్పాటు చేసుకోవచ్చనే పాత పద్ధతి అమలు చేస్తున్నారు. గత నెల 26 ప్రారంభమైన దరఖాసుల ప్రక్రియ ఈ నెల 18 వరకు కొనసాగుతోంది. అయితే ఈసారి దరఖాస్తులు పెద్దగా రాకపోవడంతో ఎక్సైజ్ అధికారులు రియల్ ఎస్టేట్, గ్రానైట్, రైస్‌మిల్ అసోసియేషన్, బంగారు వ్యాపారస్తులు, మెడికల్ అసోసియేషన్, హార్డ్‌వేర్ వ్యాపారస్తులపై దృష్టి సారించి వైన్స్ షాపుల దరఖాస్తులు చేసుకోవడంపై అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికి మందకొడిగా దరఖాస్తులు వస్తున్నాయి. 2023-25లో మొత్తం 2022 దరఖాస్తులు వచ్చాయని కేవలం చివరి రెండు రోజుల్లో 1583 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం గత నెల 26 నుంచి ఇప్పటి వరకు 74 దరఖాస్తులు రాగా సోమవారం 25 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. చివరి రెండు రోజులు 17, 18 తేదీల్లో అధిక దరఖాస్తులు వస్తాయని తెలిపారు.

● స్థానిక సంస్థల ఎన్నికలు కారణమే

స్థానిక సంస్థల ఎన్నికలపై ఉత్కంఠ ఉండడం కూడా దరఖాస్తుల తక్కువ రావడానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు. అయితే అప్పటి వరకు రోజుకు ఒక్కటి రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఎన్నికల వాయిదా అనంతరం కొంత దరఖాస్తుల సంఖ్య ఊపందుకుంటుంది. మద్యం వ్యాపారస్తులు మాత్రం ఆచితూచి అడుగు వేస్తుంటారు. దరఖాస్తులు ఎన్ని వస్తున్నాయని పరిశీలించాక ఆయా గెజిట్ నంబర్లపై దరఖాస్తు చేసుకునేందుకు ఎదురు చూస్తున్నారు.

దరఖాస్తులు పెరుగుతాయి...

ఎక్సైజ్ సీఐ నాగేశ్వర్‌రావు



దరఖాస్తులు తగ్గుతున్నాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. దరఖాస్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఎప్పటిలాగే చివరి రెండురోజుల్లో పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయి. మున్సిపాల్టీలో వైన్స్ దక్కించుకున్న వారు మున్సిపల్ పరిధిలో ఎక్కడైన ఏర్పాటు చేసుకోవచ్చు.

అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి



దరఖాస్తులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజా వాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా డిప్యూటి ట్రైనీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన బండి వెంకటమ్మ ధర్మారం మండలం పత్తిపాక రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 785, 786 మల్లాపూర్ గ్రామం లోని సర్వే నెంబర్ 132 లో గల తమ భూమి ఆక్రమణకు గురైందని, రికార్డులను పరిశీలించి ఇప్పించాలని దరఖాస్తు చేసుకొన్నారు. సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి రాయమల్లు సర్వేనెంబర్ 314 లో ఎకరం ఎనిమిది గుంటల భూమి కుమారునికి పట్టా చేశానని, వృద్ధాప్యంలో తనకు తిండి పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆ భూమి తిరిగి తన పేరు మీద పట్టా చేయించాలని దరఖాస్తు చేసుకోగా ఆర్డీవోకు రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన రాజేశ్వరి ఇంటి స్థలం ఇప్పించాలని, రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బి.లావణ్య కల్వచర్లలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, తనకు రత్నాపూర్ గ్రామంలో భూమి ఉందని అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, పాఠశాల అభివృద్ధి పనులకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలన్నారు. జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు ఉన్నందున పనులు పూర్తి చేయాలని, తహసీల్దార్ కార్యాలయం నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసీల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందు బాటులోకి తీసుకొని రావాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల మరమ్మతు పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు.

జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

పెద్దపల్లి రూరల్ : జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని, నిర్దేశిత గడువు ఆరు నెలల్లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ సీఈవో నరేందర్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ గిరీష్‌బాబు, తహసీల్దార్ రాజయ్య, అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన వృద్ధాశ్రమ భవనం

- జిల్లాలోని అనాథ వృద్ధులకు ఆశ్రయం



నిర్మాణం పూర్తయిన వృద్ధాశ్రమం

సుల్తానాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్‌లో వృద్ధాశ్రమ భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఎమ్మెల్యే విజయరమణారావు, కలెక్టర్ కోయ శ్రీహర్షల పర్యవేక్షణలో పనులు వేగవంతం చేసి పూర్తి చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐసీడీఎస్ కార్యాలయం పక్కన వృద్ధాశ్రమ భవన నిర్మాణానికి అనాటి మంత్రులు, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చే శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.70 లక్షలు మంజూరు చేసింది. పంచాయతీ రాజ్ శాఖ అధికారుల పర్యవేక్షణలో భవన నిర్మాణ పనులు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో పనులు మందగించాయి. అయితే కలెక్టర్, ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యక్ష చొరవతో పనులు వేగవంతం చేయించారు. కలెక్టర్ పలుమార్లు పనులను పరిశీలిస్తూ భవనం పనులు పూర్తి చేసేందుకు గడువు విధిస్తూ అధికారులను ఆదేశించారు. ఎట్టకేలకు వృద్ధాశ్రమ భవన సముదాయం పూర్తయింది. ప్రస్తుతం భవనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తుంది. అనాథలైన వృద్ధులను చేర్చుకుని వారికి సౌకర్యాలు కల్పించేందుకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గం పరిధిలో డెబ్బై మంది నుంచి వంద మందికి సరిపడా వసతి సౌకర్యాలను ఇందులో ఏర్పాటు చేశారు. వీరి ఆలనాపాలన చూసేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. అయితే ప్రభుత్వం ద్వారా రూ.70 లక్షల నిధులు మంజూరైనట్లు ప్రకటించినా పరిపాలన అనుమతులు రూ.50 లక్షలకు మాత్రమే వచ్చాయి. గతంలో ఈ భవన నిర్మాణ పనుల బాధ్యతలను పంచాయతీ రాజ్ శాఖ వారు చేపట్టారు. ప్రస్తుతం ఈ భవనాన్ని డీఆర్‌డీఏ పరిధిలోకి తెచ్చారు. వారం పది రోజుల్లో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

ఇద్దరు కూలీల మధ్య ఘర్షణ.. ఒకరి మృతి

చిగురుమామిడి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నముల్క నూర్‌లో గల శాతవాహన బ్రీడింగ్ హేచరీస్ ప్రైవేట్ కంపెనీలో సోమవారం ఇద్దరు కూలీలు ఘర్షణ పడగా.. అందులో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై కె స్వాతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కంపెనీలో పనుల చేస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన దాసోసోరెన్, ఖాన్ అన్యేవ్యక్తులు ఘర్షణ పడ్డారు. అందులో ఖాన్ అనేవ్యక్తి దాసో సోరెన్‌ను మొదటి అంతస్తు నుంచి కిందికి తోసి వేశాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని కరీంనగర్‌కు 108లో తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. సూపర్‌వైజర్ ఎసెకె అర్పిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని తిమ్మాపూర్ సీఐ గడ్డం సదన్‌కుమార్ పరిశీలించారు.

ఉరి వేసుకొని ఒకరి బలవన్మరణం

చిగురుమామిడి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి శ్రీనివాస్(45) జీవితంపై విరక్తిచెంది ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కె స్వాతి తెలిపారు. ఆమె తెలిపన వివరాలిలా ఉన్నాయి.. శ్రీనివాస్ కొద్ది రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. దీంతో అతనితో గొడవపడి ఎనిమిది నెలల క్రితం భార్య గీత తన తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో జీవితంపై విరక్తిచెందిన శ్రీనివాస్ సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడు శ్రీనివాస్ కొడుకు అరవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మానేరువాగులో పడి ఒకరి మృతి

ఇల్లంతకుంట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన బండారి వెంకటయ్య(48) అనే కూలీ స్నానానికి వెళ్లి మానేరువాగులో పడి మృతిచెందినట్లు అదనపు ఎస్సై లక్ష్మీ తెలిపారు. వెంకటయ్య గ్రామంలో హమాలీ పనిచేస్తూ జీవిస్తుంటాడు. కొంతకాలంగా మూర్ఛవ్యాధితో బాధపడుతున్నాడు. ఆదివారం సాయంత్రం పనిచేసి గ్రామసమీపంలోని మానేరువాగులోకి స్నానానికి వెళ్లాడు. బట్టలు ఉతికి సైకిల్‌పై ఆరవేశాడు. రాత్రి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు గాలించారు. సోమవారం ఉదయం గ్రామస్థులు వాకింగ్‌కు మానేరు వంతెనపైకి వెళ్లగా నీటిలో మృతదేహం కనిపించింది. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గోదావరి నదిలో పడి యువకుడి మృతి


నూరి(ఫైల్)

మంథనిరూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాన్‌సాయి పేటవద్ద గోదావరి నదిలో మునిగి సోమవారం యువకుడు మృతిచెందాడు. కిషన్ అనే రైతుకు గోదావరి ఒడ్డున పొలం ఉంది. గోదావరి వరదల కారణంగా పంటలసాగుకోసం నదిలో మోటారు అమర్చుకోగా దానిని తీయడానికి రాజు, గామిడి సూర్య వెళ్లారు. మోటారు తీస్తున్న క్రమంలో నూరి(21) అనేయువకుడు నదిలో గల్లంతయ్యాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామస్థులు గాలించారు. చివరికి మృతదేహాన్ని గుర్తించారు. మంథని ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ సిబ్బంది ఫైర్‌ఆఫీసర్ శివశంకర వరప్రసాద్, ఫైర్‌మెన్ శ్రావణ్‌కుమార్, ఆపరేటర్లు చందర్, నాగరాజు ఎల్‌మడుగు వద్దకు చేరుకొని రెస్క్యూ చేసి నూరి మృతదేహాన్ని నది నుంచి వెలికితీశారు.

వివాహిత ఆత్మహత్య

మల్యాల, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): అత్త, మామ, ఆడబిడ్డలతో పాటు మరోవ్యక్తి వేధింపులకు గురిచేయడంతో గుర్రం సుమలత(28) సోమవారం ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపినవివరాల ప్రకారం మెట్‌పల్లిమండలం వెల్లుల్ల గ్రామానికిచెందిన గుర్రం సుమలతకు మల్యాల మండలం రాజారం గ్రామానికిచెందిన గుర్రం నర్సయ్యతో 13సంవత్సరాల క్రితం వివాహంజరిగింది. నర్సయ్య నాలుగునెలల క్రితం ఉపాధికోసం దుబాయి వెళ్లగా సుమలత తనపిల్లలతోకలిసి అత్తగారింట్లో ఉంటోంది. సుమలత సోమవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కుంది. మృతురాలితండ్రి బోదానుగంగాధర్ ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆటో బోల్తా... ఒకరికి తీవ్ర గాయాలు

ఫెర్టిలైజర్‌ఫ్యాక్టరీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కాలనీ చౌరస్తాలో సోమవారం రాత్రి ఆటోబోల్తా పడిన ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం ప్రకారం.. ఆటో డ్రైవర్ గణేష్ ఆటోలో ప్రయాణికుడిని ఎక్కించుకుని చౌరస్తా దాటుతున్న సమయంలో సైకిల్ అడ్డువచ్చింది. గణేష్ సైకిల్‌ను తప్పించే క్రమం లో ఆటో సైకిల్‌ను, పక్కనే ఉన్న టీస్టాల్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో ఆటోడ్రైవర్ గణేష్‌కు స్వల్ప గాయాలు కాగా ఆటోలో ఉన్న ప్రయాణికుడు స్వామి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన గణేష్‌ను 108లో స్థానికులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మధ్యాహ్న భోజనశాలలు
పూర్తయ్యేదెన్నడో..?

● నిధుల కొరతతో ముందుకు సాగని పనులు ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

కథలాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కథలాపూర్ మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనశాలల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనశాలలు నిర్మించాలని నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ.14.5 లక్షల ఉపాధిహామీ నిధులు కేటాయించారు. కథలాపూర్ మండలంలోని సిరికొండ, గంభీర్‌పూర్, కథలాపూర్, బొమ్మెన గ్రామాలకు నిధులు మంజూరు చేయగా స్థానిక పాఠశాల కమిటీ చైర్మన్లు భవన నిర్మాణ పనులుకు శ్రీకారం చుట్టారు. కానీ సిరికొండ, గంభీర్‌పూర్, కథలాపూర్ గ్రామాల్లో భవన నిర్మాణ పనులు పిల్లర్ల దశకు చేరుకోగా బిల్లులు రాకపోవడంతో అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయి. ఒక్కో కాంట్రాక్టర్ సుమారు రూ.6 లక్షల మేర పనులు చేయగా అదే సమయంలో ప్రభుత్వం మారడంతో బిల్లులు విడుదల కాలేదు.


సిరికొండలో పిల్లర్లకే పరిమితమైన భోజనశాల నిర్మాణం

నిర్మాణం కోసం తెచ్చుకున్న స్టీల్, సిమెంట్ వానలకు తడిచిపోయి మరింత నష్టం వాటిల్లిందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనశాలలు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


గంభీర్‌పూర్‌లో పిల్లర్లకే పరిమితమైన నిర్మాణం

నిధులు విడుదల చేయాలి
దొప్పల జలందర్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్, సిరికొండ



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనశాలల నిర్మాణానికి నిధులు విడుదల కాక పనులను అర్ధాంతరంగా నిలిపివేయాల్సి వచ్చింది. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

జమ్మికుంటలో జోరుగా
గుట్కా దందా..

జమ్మికుంట రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంటలో గుట్కావ్యాపారం జోరుగా సాగుతోంది. అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ.. ఈ వ్యాపారానికి అడ్డూ అదుపు లేకుండాపోయింది. మండలవ్యాప్తంగా కొంతమంది దళారులు డీలర్ల అవతారం ఎత్తి గుట్కాను పక్కరాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. రాత్రి, తెల్లవారుజామున ప్రత్యేక వాహనాల్లో గుట్కా, అంబార్ ప్యాకెట్లు వస్తున్నాయి. చాలామంది గుట్కా, అంబార్, పాన్‌మసాలకు అలవాటు పడటంతో ఈ దందా జోరుగా సాగుతోంది. ప్రధానంగా యువత వీటి బారిన పడుతూ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు.

● తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం..

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తుండటంతో పలువురు ఈ వ్యాపారంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తున్నది. దుకాణదారుల అవసరాలను బట్టి డీలర్లు సరఫరా చేస్తుంటారు. రూ.10 విక్రయించాల్సిన అంబర్ ప్యాకెట్‌ను రూ.30వరకు విక్రయిస్తున్నారు. కొంతమంది వారి దుకాణాల వరకు చాటుమాటున విక్రయిస్తుంటే, మరి కొంతమంది పెద్దఎత్తున దిగుమతి చేసుకొని చిన్నచిన్న దుకాణాలకు సరఫరా చేస్తూ లక్షల్లో లాభాలు ఆర్జిస్తున్నా రు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిషేదిత గుట్కా, అంబార్ ప్యాకెట్ల విక్రయదారులపై చర్యలు తీసు కుంటారో లేదో చూడాలి.

అప్పుల భారంతో వ్యాపారి ఆత్మహత్య

● వడ్డీ వ్యాపారులు వేధిస్తున్నట్లు సూసైడ్ నోట్


శేఖర్(ఫైల్)

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ 1వ బైపాస్ రోడ్డు సమీపంలో గల శ్రీలక్ష్మి గణేష్ కళా ఆర్ట్స్ కేంద్రంలో విక్కుతి శేఖర్(50) అనేవ్యాపారి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు రాసిన నాలుగుపేజీల సూసైడ్ లేఖ లభ్యమైంది. సిరిసిల్ల పట్టణంలోని అనంతనగర్‌కు చెందిన శేఖర్ కొంతకాలంగా 1వ బైపాస్ రోడ్డులో శ్రీలక్ష్మి గణేష్ కళాఆర్ట్స్ పేరిట వినాయక విగ్రహాలు తయారుచేసి విక్రయిస్తున్నాడు. సూసైడ్‌కు ముందు తను రాసిన లేఖలో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు పేర్కొన్న వివరాల ప్రకారం.. శేఖర్‌కు వినాయక విగ్రహాల తయారీ, విక్రయ వ్యాపారంలో రూ. 1.80కోట్ల నష్టం వాటిల్లింది. 15మంది వడ్డీ వ్యాపారుల వద్ద దాదాపు రూ.1.32కోట్లు అప్పు చేశాడు. అయితే వడ్డీవ్యాపారులకు ఇప్పటికే రూ.1.29కోట్లు చెల్లించాడు. అప్పు ఇచ్చిన వారిలో బాలసాని అంజయ్య అనేవ్యక్తి శేఖర్‌ను, అతని భార్యను, పిల్లలను బెదిరింపులకు గురిచేశాడు. దీంతో తీవ్ర ఒత్తిడికిలోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని పేర్కొన్నాడు. అంజయ్య శాంతినగర్‌లో ఉన్న తన ఫ్లాట్ లాక్కోవాలని చూస్తున్నాడని. ఇప్పటికే అతనికి రూ.38లక్షల అప్పునకు రూ.45 లక్షలు చెల్లించానని పేర్కొన్నాడు. అయినప్పటికీ అనేక ఇబ్బందులు పెట్టాడని, వేధింపులు భరించలేక పోయానని పేర్కొన్నాడు. మరో వడ్డీ వ్యాపారి బాలసాని ముత్తయ్య తన ఇల్లు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని పేర్కొన్నాడు. గ్రూప్ నంబర్‌లో మెంబర్‌షిప్ ఉందని చిన్న కొడుకుకు ఇవ్వాలని ఎక్సైజ్ సూపరిండెంట్‌ను కోరాడు. షెడ్ కిరాయి ఇంకా ఉంది. రూ.16లక్షలు కొందరికి చెల్లించమని తన బావమరిది సాంబయ్యకు రాశాడు. నేను చాలామందికి అప్పు ఉన్నాను. ఆస్తిఅంతా నా పిల్లలకు ఇవ్వాలని.. ఇదే నా మరణ వాంగ్మూలమని.. నన్ను క్షమించండంటూ రాశాడు. మృతుడికి భార్య వసుందర, కుమారులు అఖిల్, మణిదీప్ ఉన్నారు. సంఘటనా స్థలాన్ని సీఐ కృష్ణ పరిశీలించారు. సూసైడ్‌నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. వడ్డీ వ్యాపారి చంపుతానని బెదిరించడం వల్లనే శేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.

రోడ్డుపైకి ప్రమాదకరంగా చెట్ల కొమ్మలు

● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

మానకొండూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్-జమ్మికుంట ప్రధాన రహదారిపై మానకొండూర్ శివారులో రోడ్డు పక్కన ఉన్న చెట్లకొమ్మలు వ్యాపించి ప్రయాణికులకు రోడ్డు కనిపించడం లేదు. గ్రామ శివారులోనే ఓ వ్యవసాయబావి ఉంది. ఆ బావి చుట్టూ వివిధ రకాల చెట్లు ఉన్నాయి. ఆ చెట్లు బావి కనిపించకుండా చేయడమే కాకుండా రోడ్డు మధ్య వరకు కొమ్మలు వచ్చి రాకపోకలకు ఇబ్బందులు కల్గిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు ప్రమాదం అంచున ప్రయాణిస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ చెట్లను తొలగించలేదు. కనీసం ప్రమాద సూచిక ఏర్పాటు చేయలేదు. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు రోడ్డుపై ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదసూచికలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.


మానకొండూర్‌లో సగం రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలు

చోరీపై పోలీసుల విచారణ

పాలకుర్తి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని గుడిపెల్లి గ్రామ పంచాయతీకిచెందిన చెత్తసేకరణ వాహనానికి సంబంధించిన బ్యాటరీ, టైరుచోరీపై సోమవారం పోలీసులు విచారణ చేపట్టారు. ఈనెల10న గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిలిపి ఉన్న ట్రాలీఆటో బ్యాటరీ, టైరు చోరీకి గురైందని పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

చిగురుమామిడి ఎంపీడీవో సస్పెన్షన్

చిగురుమామిడి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాన మధుసుదన్‌ను క్రమశిక్షణ చర్యలో భాగంగా సస్పెన్షన్ చేసినట్లు, జిల్లా కలెక్టరు నుంచి ఆదేశాలు జారీ అయినట్లు తెలిసింది. ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో మండలంలో రేకొండ గ్రామంలోని 14వ వార్డులో, చిగురుమామిడి 3వవార్డులో రిజర్వేషన్ విషయంలో ఆన్‌లైన్‌లో తప్పు చేసినట్లు బయటపడడంతో జిల్లా కలెక్టరు ఆయనను సస్పెన్షన్ చేసినట్లు తెలిసింది. అయన స్థానంలో ఎంపీడీవోగా ప్రస్తుతం ఇంకా ఎవ్వరికీ బాధ్యతలుఇవ్వలేదని సమాచారం.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మంథని, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్‌పూర్ శివారులోని మానేరునది నుంచి ఇసుక అక్రమరవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐరమేష్ సోమవారం తెలిపారు. వేల్పులఆశోక్, అక్కపాక శశికుమార్, రాచర్ల నాగరాజు, పర్ష ఓదెలు, పొన్నాల సురేష్, కటకం సదయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్లనుస్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమరవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

కరీంనగర్ క్రైం: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడుట్రాక్టర్లను సోమవారం పట్టుకున్నట్లు కరీంనగర్ రూరల్‌సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. చేగుర్తి, శ్రీనివాసనగర్, దుర్శేడ్ గ్రామాలకు చెందిన ట్రాక్టర్‌డ్రైవర్లపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

నాటుసారా పట్టివేత

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం వన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శంకర్ నాయక్‌తండాల్లో ఎస్ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలోని పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో నిల్వచేసిన 8లీటర్ల సారా, 100లీటర్లపానకం, ముడిపదార్థాలను స్వాధీనపర్చుకున్నారు. తయారీదారులు కేలోతు రమేశ్, కేలోతు శంకర్, భూక్య భూలీలపై కేసు నమోదు చేశామని ఎస్ఐ లక్ష్మణ్ పేర్కొన్నారు. సారాతయారీ, అమ్మితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.


స్వాధీనపర్చుకున్న సారా, ముడి పదార్థాలతో ఎస్ఐ లక్ష్మణ్

ధరూర్‌లో నాలుగు ఇళ్లలో చోరీ

● 8 తులాల బంగారం, ద్విచక్రవాహనం ఎత్తుకెళ్లిన దొంగలు

జగిత్యాలరూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి తాళాలు వేసి ఉన్న నాలుగు ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడి 8తులాల బంగారం, 45తులాల వెండితో పాటు రూ.2.20లక్షల నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ధరూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఓ పెళ్లి బారత్ కొనసాగుతుండగా ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని దొంగలు తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేశారు. ధరూర్ గ్రామానికి చెందిన మంథని కవిత, షేక్ షబానా, ద్యాగల నరేష్, శ్రీనివాస్ ఇళ్ల తాళాలు పగులకొట్టి అందినకాడికి దోచుకెళ్లారు. బాధితులు జగిత్యాల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జగిత్యాలరూరల్ సీఐ సుధాకర్ ఉదయం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.


బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న సీఐ సుధాకర్

ఆగి ఉన్న కారును ఢీకొట్టిన మరో కారు

తిమ్మాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుభాష్‌నగర్ స్టేజీవద్ద సోమవారం రాత్రి రాజీవ్‌రహదారి పక్కన ఆగిఉన్న కారును వెనుకల నుంచి వచ్చిన మరోకారు ఢీకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్ స్టేజి వద్ద ఆగిఉన్న ఓ కారును వెనుకల నుంచి మరోకారు అతివేగంగా వచ్చిఢీకొంది. ఈప్రమాదంలో ఆగిఉన్న కారులోని భార్య, భర్తలతో పాటు బాలుడికి గాయాలైనట్లు సమాచారం. గమనించిన స్థానికులు వెంటనే వేరేకారులో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.


ఆగిఉన్న కారును ఢీకొన్న మరో కారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోరుట్లపేట గ్రామశివారులో సోమవారం రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గంభీరావుపేట మండలం నాగంపేటకు చెందిన శ్రీనివాస్, నర్సయ్య గాయపడ్డారు. క్షతగాత్రులను మండలకేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రాచర్లగొల్లపల్లి నుంచి నాగంపేటకు చెందిన శ్రీనివాస్, నర్సయ్య బైక్‌పై స్వగ్రామానికి వెళుతున్నక్రమంలో ఓకారు ఢీకొట్టింది.

ద్విచక్రవాహనంపై ఉన్న శ్రీనివాస్, నర్సయ్య గాయాలపాలయ్యారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ఉమ్మడికరీంనగర్ జిల్లాలో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే..

గుర్తుతెలియని వాహనం ఢీకొని..


వినోద్(ఫైల్)

కోరుట్ల రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామశివారులో జరిగిన రోడ్డుప్రమా దంలో కోరుట్ల పట్టణానికిచెందిన వినోద్(29) అనే యువకుడు మృతిచెందినట్లు పోలీసులు, గ్రామస్థులు తెలిపారు.కోరుట్ల పట్టణంలోని వబీ రోడ్డుకు చెందిన వినోద్ ఎలక్ట్రీషియన్. సోమవారం కోరుట్ల మండలం మోహన్‌రావుపేటకు వెళ్లి కోరుట్లకు తిరిగివస్తున్న సమయంలో వెంకటాపూర్ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొనిసంఘటన స్థలంలోనే వినోద్ మృతిచెందాడు. వినోద్‌కు భార్య చందనతోపాటు ఎనిమిది నెలల కుమారుడు ఉన్నాడు.

అర్నకొండలో..

చొప్పదండి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్నకొండ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో యువకుడు మరణించాడని ఎస్ నరేష్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు.. సుల్తానాబాద్ మండలం పూసాలకుచెందిన మెరుగు సాయికిరణ్(20) తన మిత్రుడు జడల మహేశ్‌తో కలిసి బైక్‌పై ఆర్నకొండకు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో రాయపట్నం రహదారిపై కరీంనగర్ నుంచి లక్షెట్టిపేట వెళుతున్న పాలవ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికిరణ్ అక్కడికక్కడే మరణించగా బైక్‌పైవెనకాల కూర్చున్న మహేశ్‌కు గాయాలయ్యాయి. మృతుడు సాయికిరణ్ తండ్రి మెరుగు శంకరయ్య ఫిర్యాదు మేరకు డీసీఎంవ్యాన్ డ్రైవర్ ముద్దేశ్వరాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రెండు బైక్‌లు ఢీకొని..


సమ్మయ్య(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకట్రావ్‌పల్లె గ్రామంలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరికి స్వల్పగాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన చింత సమ్మయ్య(46) వృత్తిరీత్యా గీత కార్మికుడు. సోమవారం రాత్రి సమ్మయ్య తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో వేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో సమ్మయ్య తలకు తీవ్రగాయాలై మృతిచెందాడు. సమ్మయ్య వాహనాన్ని ఢీకొట్టిన వాహనదారుడు మెట్‌పల్లి క్యాంప్‌నుంచి వస్తున్న సీరాల రాకేష్‌గా గుర్తించారు. ఈ ఘటనలో రాకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.


నంచిని అప్పగిస్తున్న ఎస్సై

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రంగంపల్లికి చెందిన పర్దేశ్ లక్ష్మీ సోమవారం రంగంపల్లి నుంచి జెండా చౌరస్తాకు వెళ్లేందుకు ఆటో ఎక్కింది. అయితే జెండా చౌరస్తా రాగానే వెంటతెచ్చుకున్న సంచిని ఆటోలోనే వదిలేసి దిగిపోయింది. ఆటోడ్రైవర్ కుంబాల ప్రభుదేవా గుర్తించి సంచిని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైకి అప్పగించాడు. పోలీసులు ఆమె ఆచూకీ గుర్తించి అందజేశారు. అందులో 17వేల రూపాయలు ఉన్నాయని, నిజాయితీని చాటుకున్న ఆటోడ్రైవర్‌ప్రభుదేవాను ఎస్సైలక్ష్మణ్‌రావు అభినందించారు.

నిరుపయోగంగా వారసంత సముదాయం

● గ్రామీణుల సౌకర్యార్థం నిర్మాణం
● ప్రారంభించినా వినియోగంలోకి రాని వైనం

కరీంనగర్ రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణుల సౌకర్యార్థం లక్షలు వెచ్చించి నిర్మించిన వారసంత సముదాయం నిరుపయోగంగా మారింది. గత ప్రభుత్వంలో వారసంత సముదాయాల నిర్మాణాలు చేపట్టారు. ఇందుకోసం ఉపాధి హామీనిధులతో పాటు గ్రామ పంచాయతీ నిధులను మంజూరు చేశారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్‌లో గ్రామ సంత సముదాయం నిర్మించారు. ఇందుకోసం ఉపాధిహామీ నిధులు రూ.9లక్షలు, గ్రామపంచాయతీ నిధులు రూ.3.25లక్షలు వెచ్చించారు. ఆరుగ్రామాలకు అందుబాటులో ఈ సంత ఉపయోగపడుతుందని భావించారు. కరీంనగర్ మండలంలోని మందులపల్లి, చెర్లబూత్కూర్, అటు సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి, సాంబయ్యపల్లి, నారాయణరావుపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు సమీపంలో సముదాయం నిర్మించగా అప్పటి మంత్రి, ప్రస్తుతఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆగస్టు 2022లో ప్రారంభించారు. ఇప్పటికీ గ్రామస్థులకు అందుబాటులోకి తేలేక పోయారు. మరోవైపు ఉపయోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మారింది. అన్ని హంగులతో నిర్మించిన గ్రామసంత మార్కెట్ ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


మొగ్దుంపూర్‌లో వృథాగా మారిన వారసంత సముదాయం



మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన శిలాఫలకం

సూక్ష్మ చిత్రకళాకారుడికి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్



సర్టిఫికెట్లతో కళాకారుడు రజనీకాంత్

ఓదెల, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మడకకు చెందిన సూక్ష్మ చిత్రకళ ఉపాధ్యాయుడు, ఆడెపు రజనీకాంత్‌కు క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్ పై 0.4 మిల్లీమీటర్ల ఎత్తు 0.2 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న ప్రపంచంలోని అతి చిన్న జాతీయ పతాకాన్ని సుమారు గంటపాటు శ్రమించి తయారు చేసినందుకుగాను, ముంబైలోని ప్రధాన కార్యాలయం క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు వికాస్ బొండవే, పునీత్ మాదన్‌లు రజనీకాంత్‌కు ఈమెయిల్ ద్వారా సమాచారం అందించారు. సూక్ష్మ కళ నైపుణ్యంలో తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులతో పాటు అంతర్జాతీయ, జాతీయ అవార్డులను రజనీకాంత్ అందుకున్నారు.

తుంగూర్‌లో కొండచిలువ పట్టుకొని అడవిలో వదిలేసిన యువకులు

బీర్‌పూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని ఓ ఇంట్లోకి ఆదివారం రాత్రి కొండచిలువ ప్రవేశించింది. గ్రామంలోని కొల్వాయికి వెళ్లే ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న ఇంటిలోకి కొండచిలువ ప్రవేశించడంతో కాలనీ వాసులు ఆందోళన చెందారు. అక్కడే ఉన్న కొందరు యువకులు వచ్చి కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలి వేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

శ్రీరాంసాగర్ నుంచి 25 వేల క్యూసెక్కుల నీటి విడుదల

జగిత్యాల, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి గోదావరికి సోమవారం 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గాను 80.053 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువకు 5,000, సరస్వతీ కాలువకు 650 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 200 క్యూసెక్కులు విడుదల అవుతోంది.

తాటిచెట్టుపై పిడుగు

రాయికల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రామాజీపేట రోడ్డులోని కల్లు మండపం సమీపంలో ఉన్న తాటి చెట్టుపై పిడుగు పడటంతో మంటలు వ్యాపించాయి. వర్షానికి రోడ్లన్నీ జలమయం కావడంతో వ్యాపారులు, ఉద్యోగుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అందమైన అక్షరం

చేతి రాత మార్చేందుకు ప్రత్యేక శిక్షణ

దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించిన అక్షర్ సంస్థ

ఆసక్తి చూపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అక్షర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మేరాజ్‌అహ్మద్

కోల్‌సిటీటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): తమ చేతిరాత బాగా లేదని బాధపడాల్సిన అవసరం లేదు.. మారాలన్న..మార్చుకోవాలన్న సంకల్పం ఉంటే చాలు సాధన చేయించేందుకు తాను ఉన్నానంటూ 'అక్షర్'. చేతి రాత మార్పుతో ఆలోచనలో కూడా మార్పు వస్తుంది.. సమాజంలో ఉన్నత వ్యక్తిగా గుర్తింపు నిస్తుంది. అన్న నానుడి అక్షర సత్యమవుతున్నది..!

అందమైన దస్తూరి(చేతి రాత) కోసం గోదావరిఖనికి చెందిన అక్షర హ్యాండ్ రైటింగ్, పాజిటివ్ మోటివేషన్ అకాడమి కృషిచేస్తున్నది. మేరాజ్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు 2011లో అక్షర హ్యాండ్ రైటింగ్, పాజిటివ్ మోటివేషన్ అకాడమిని నెలకొల్పాడు. అలా మూడేళ్లుగా ఈ ప్రాంతంలో శిక్షణ ఇస్తున్నాడు. జూలై నుంచి ఏప్రిల్ మాసాలలో పాఠశాలల్లో ఆరు రోజులు, 11 రోజులు, 42 రోజులు శిక్షణ ఇస్తూ ఎంతో మంది చేతి రాతలను మార్చి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఐజ వేసవికాలంలో కూడా శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి దస్తూరిపై ప్రత్యేక శిక్షణ ఇస్తు న్నారు. ఇప్పటి వరకు సుమారు 6 లక్షలకు పైగా మందికి చేతిరాతపై శిక్షణ ఇచ్చామని మేరాజ్ అహ్మద్ చెబుతున్నారు.

దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించిన అక్షర్...

గోదావరిఖని ప్రాంతంలో దశాబ్దన్నర క్రితం నెలకొల్పిన అక్షర్ యజ్ఞం ఇంతింతై వటుడింతై అన్నట్టుగా కొనసాగుతున్నది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తూ ఎంతో మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారుల దస్తూరి మార్చేసింది. తెలంగాణతో పాటు ఈ దస్తూరి యజ్ఞం దక్షిణాది రాష్ట్రాలకు విస్తరిస్తున్నది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఎంతో మంది విద్యార్థుల దస్తూరి మార్చే లక్ష్యంగా ముందుకు వెళతున్నది అక్షర్ ఫౌండేషన్ ఆ దిశగా పని చేస్తున్నది.

విద్యార్థులకే కాదు.. ఉపాధ్యాయులకు మారిన దస్తూరి...

నల్లబంగారు నేలలో పురుడు పోసుకున్న ఈ అక్షర్ ఫౌండేషన్ వందల మందితో మొదలైన ఈ అక్షర యజ్ఞం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మేరాజ్ అహ్మద్ స్థానిక విద్యాసంస్థల సహకారం తీసుకుంటూ ఏడాదికేడాది విద్యార్థుల దస్తూరిలో మార్పులు తీసుకువచ్చి ఎంతో మందికి దస్తూరి కాంపిటీషన్లలో ప్రతిభ చూపేలా కృషి చేశారు. అలా వందల విద్యార్థులతో మొదలై నేడు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలతో సుమారు 5లక్షల మంది విద్యార్థులు, లక్ష మంది ఉపాధ్యాయులతో పాటు ఆన్‌లైన్‌లో సుమారు 10వేల మంది డిగ్రీ, పీజీ, విద్యార్థులతో పాటు ఐఏఎస్ కోచింగ్ అభ్యర్థులు శిక్షణ పొందారు. అలాగే అక్షర్ ఫౌండేషన్ యేటా 20వేల మంది విద్యార్థులు రాష్ట్ర చేతి రాత పోటీల్లో ప్రతిభ చూపారు. 2వేల మంది ఉపాధ్యాయులు రాష్ట్ర హ్యాండ్ రైటింగ్ కాంపిటిషన్‌లో పాల్గొని ప్రతిభ కనపర్చారు.



చేతిరాత కాంపిటీషన్స్‌లో బహుమతులు అందుకున్న విద్యార్థులు

హ్యాండ్ రైటింగ్‌కు పీరియడ్ కేటాయించాలి: మేరాజ్, అక్షర్ నిర్వాహకుడు



ఉపాధ్యాయుడిగా రెండు దశాబ్దాలుగా పనిచేశా. ఎంతోమంది విద్యార్థుల చేతిరాత బాగా లేకపోవడం దాని ప్రభావం మార్కులపై పడుతుంది. అందుకే నేను ప్రత్యేకంగా శిక్షణ పొంది అక్షర్ సంస్థను నెలకొల్పి చేతిరాత మార్పు కోసం శిక్షణ ఇవ్వడం ప్రారంభించాను. అలా మొదలైన ఈ అక్షర్ ప్రస్థానం 15 ఏళ్లకు చేరింది. అలాగే దక్షిణాది రాష్ట్రాలకు విస్తరిస్తున్నది.

భక్తజన సంద్రంగా రాజన్న క్షేత్రం

రాజన్న దర్శనానికి 5 గంటల సమయం



భక్తులతో కిక్కిరిసిన రాజన్న ఆలయ ప్రాంగణం

వేములవాడ కల్చరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయం సోమవారం భక్తజన సంద్రంగా మారింది. రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తారనే ప్రచారం జోరుగా సాగడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. క్యూలైన్‌లో భక్తులు సుమారుగా 5 గంటలు నిరీక్షించి రాజన్న కోడె మొక్కు చెల్లించుకుని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో రాజన్న ఆలయ ఈవో క్షేత్రస్థాయిలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ ఆలయంలోనే సాయంత్రం వరకు ఉన్నారు.

భక్తులతో సందడిగా మారిన భీమన్న ఆలయం

వేములవాడ భీమేశ్వర ఆలయంలో పనులు పూర్తి కావడంతో భక్తులతో సందడిగా కనిపించింది. రాజన్న ఆలయంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో భక్తులు భీమన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

ఇక రాజన్న దర్శనం ఎల్ఈడీ స్క్రీన్లలోనే

రాజన్న ఆలయ పరిసరాల్లోనే స్క్రీన్‌ల ద్వారా దర్శనం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దర్శనం ఇక నుంచి ఎల్ఈడీ స్క్రీన్‌లలోనే చేసుకునేలా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నుంచి ఒక ప్రకటన సోమవారం రాత్రి విడుదలైంది. రాజన్న ఆలయ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అర్చకులు, వేదపండితుల విలువైన సూచనలు, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఎల్ఈడీ స్క్రీన్‌లు, తాత్కాలిక ఏర్పాట్ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2026వ సంవత్సరంలో సమ్మక్క, సారలమ్మ జాతరకు ముందు, జాతర తరువాత రాజన్న దర్శనం కల్పించేలా భక్తుల సౌలభ్యం కోసం ఏర్పాట్లు కొనసా గుతన్నాయని పేర్కొన్నారు.

ఎండోమెంట్ దృష్టికి తీసుకువెళ్లిన బండి సజయ్

రాజన్న ఆలయ పరిసరాల్లోనే ఎల్ఈడీ స్క్రీన్‌లు, తాత్కాలిక ఏర్పాట్లతో స్వామి వారి దర్శనం చేసుకునేలా రాష్ట్ర దేవాదాయశాఖ దృష్టికి తీసుకువెళ్లామని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల మనోభావాలని పరిగణలోకి తీసుకోవాలని, సాధు సంతుల సూచనలు మేడారం జాతర దృష్ట్యా పరిగణలోకి తీసుకోవాలని సూచించడంతో వివాదాలకు తావివ్వకుండా ఏకాభిప్రాయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.

అభివృద్ధి చేస్తూనే భక్తులకు దర్శనాలు కల్పించాలి

ఈవోకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నేతలు

రాజన్న ఆలయంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తూనే భక్తులకు దర్శనం కల్పించాలని ఈవో రమాదేవికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో భక్తులకు దర్శనాలు దూరం చేయద్దని అన్నారు. బీజేపీ ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కాదన్నారు. భక్తుల మనోభావాలు పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. రాజన్న ఆలయం లోనే దర్శనాలు కల్పిస్తే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందనే భావన ఉందని తెలిపారు. కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, శ్రీధర్, నవీన్ యాదవ్, సంతోష్‌బాబు, శేఖర్ ఉన్నారు.



ఆలయ ఈవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటాలి

● రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపికకు సింగరేణి సహకారం ● ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్

కోల్‌సిటీటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తా చాటి పతకాలు సాధించాలని రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ అన్నారు. సోమవారం సింగరేణి ఆర్సీ ఓపీ క్లబ్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా టోర్నమెంట్ ఎంపిక పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కరాటే క్రీడతో దేహదారుఢ్యంతో పాటు ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల క్రీడానైపుణ్యాన్ని పెంపొందించేందుకు యేటా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పేరుతో టోర్నమెంట్లు, సెలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. ఎస్‌జీఎఫ్‌కు సంబంధించిన రాష్ట్రస్థాయి పోటీలకు, ఎంపిక నిర్వహణకు సింగరేణి సంస్థ నుంచి సహకారాన్ని అందిస్తామని జీఎం లలిత్ కుమార్ చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా టోర్న మెంట్‌లో పాల్గొని ప్రతిభ కనపర్చిన పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల కు చెందిన అండర్ 14, అండర్ 17 విభాగాల్లో 44 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.



జీఎం లలిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు

అనంతరం జీఎం లలిత్ కుమార్‌ను పెద్దపల్లి జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధులు, ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొమురోజు శ్రీనివాస్, శోభ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి తగరపు శంకర్, జిల్లా కరాటే అసోసియేషన్ బాధ్యులు వడ్డేపల్లి సురేష్, కరాటే శ్రీనివాస్ రాజకుమార్, పసునూటి శంకర్, కొండ నాగరాజు, నవీన షైనీ, చందు, కూసం శ్రీనివాస్, సురబి వేణుగోపాల్, మన్నన్, లింగస్వామి, పవన్, శ్రీనివాస్, రమేష్, విజయ్‌కుమార్, జావిద్ పాల్గొన్నారు.

అంజన్న హుండీ ఆదాయం రూ.1.08కోట్లు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న మహిళలు

మల్యాల, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): కొండగట్టు అంజనేయ స్వామి దేవస్థానం హుండీల ద్వారా రూ. 1,08,72,591 ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. 81 రోజులకు ఆలయంలోని 12 హుండీలను సోమవారం లెక్కించగా నగదుతో పాటు 55 విదేశీ కరెన్సీ లభించినట్లు ఈవో తెలిపారు. ఈ లెక్కింపులో లభించిన మిశ్రమ బంగారం, వెండిని సీల్ చేసి హుండీలలోనే వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఏసీ సుప్రియ, జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి, స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, దేశిని సునీల్, గుండి హరిహరనాథ్, అధికారులు, ఏఎస్సై రమణారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి



అనిల్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ

భగత్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కొత్తపల్లి మండలం ఎలగందల్ మోడల్‌స్కూల్ విద్యార్థి ఎస్.అనిల్ ఎంపికయ్యాడు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటాడు. అనిల్‌ను ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, పీడీ హరీష్ అభినందించారు.

రాష్ట్రస్థాయి సెపక్ తక్రాలో సత్తా చాటిన క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, ఆంధ్రజ్యోతి 13: సెపక్ తక్రా 11వ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా బాలబాలికలు సత్తా చాటారు. టీం విభాగంలో నాలుగు పతకాలు సాధించారు. ఈ నెల 10 నుంచి 12వరకు ఆసిఫాబాద్ జిల్లా గోలేటి టౌన్‌షిప్‌లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో కరీంనగర్ క్రీడాకారిణులు రజత పతకాన్ని కైవసం చేసుకోగా సబ్ జూనియర్ బాలుర విభాగంలో, జూనియర్స్ బాలబాలికల విభాగంలో కాంస్య పతకాలు సొంతం చేసుకున్నట్లు కరీంనగర్ జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గన్ను విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. పతకాలు సాధించిన జిల్లా జట్టుకు కోచ్, మేనేజర్లుగా జి.కుమార్, శ్రీనివాస్, అజయ్, సుమన్, శ్రీకాంత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు కన్న కృష్ణ, జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్, ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు ఎన్.మహిపాల్, జి.జనార్దన్‌రెడ్డి, టి.రమేష్‌రెడ్డి, ఎస్.సిద్ధారెడ్డి, ఎండీ కరీం అభినందించారు.

జాతీయ పోటీలకు ఎంపికైన శ్రీవర్ష

కరీంనగర్ రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ తరగతి విద్యార్థిని ఎన్.శ్రీవర్ష సెపక్ తక్రా జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని కరుణ తెలిపారు. ఈ నెల10వ తేదీ నుంచి 12వ వరకు గోలేటి టౌన్ షిప్, ఆసిఫాబాద్ జిల్లాలో జూనియర్స్ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా చాంపియన్ షిప్‌లో సత్తాచాటినట్లు పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి డిసెంబరు 1 వరకు పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.



రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

శివారు కాలనీలు సమస్యలకు నిలయాలు



వరలక్ష్మీకాలనీలో సీసీ రోడ్డు లేక అధ్వానంగా మారిన రహదారి

● డ్రైనేజీ, సీసీ రోడ్లు లేక ప్రజల ఇబ్బందులు

● దోమలతో విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు

● వేములవాడ మున్సిపల్ తీరుపై అసహనం

వేములవాడ టౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శివారు కాలనీలపై మున్సిపల్ అధికారులకు పట్టింపులేకుండా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ పట్టణంలోని కోనాయపల్లి రోడ్డు, మల్లారం రోడ్డు ప్రాంతాల్లో 15ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకున్నా అభివృద్ధి పనులు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం డ్రైనేజీలు, సీసీ రోడ్డు కూడా నిర్మించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అభివృద్ధి జరుగుతుందని ఆశించామంటున్నారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షం పడినా రోడ్లు ఛిద్రమైపోయి నడవలేని స్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ పట్టణంలోని 28 వార్డులకు కౌన్సిలర్‌లు ఉన్న సమయంలో సమస్యలు ప్రజాప్రతినిధుల దృష్టికితీసుకువెళ్లామని ప్రస్తుతం తమ సమస్యను చెప్పుకోవడానికి కూడా ఎవరూ లేరని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు తమ కాలనీకి వార్డు ఆఫీసర్ ఎవరూ రాలేదని, ఇప్పటికైనా తమ సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని కాలనీ మహిళలు కోరుతున్నారు.

ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధి జాడలేదు

వేములవాడ పట్టణం నుంచి కోనాయపల్లి రోడ్డుకు వెళ్లే మార్గంలోని వరలక్ష్మి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 యేళ్ల క్రితం ఇంటి నిర్మాణాలు జరిగినా తమ కాలనీలో ఇప్పటికీ అభివృద్ధి జరగలేదని చెబుతున్నారు. ఇంటి పన్ను కోసం మున్సిపల్ అధికారులు వచ్చి వసూలు చేసుకుని వెళతారని, సీసీ రోడ్డు, డ్రైనేజీ గురించి అడుగుతే తమ పరిధి కాదని చెబుతున్నారని కాలనీకి చెందిన మహిళలు వాపోతున్నారు. మల్లారం రోడ్డు నుంచి భీమేశ్వర గార్డెన్ వెళ్లే ద్వారకనగర్ చర్చి వెనుక రోడ్డు అధ్వానంగా మారిందని, వర్షాలకు రోడ్డు కోతకు గురి కావడంతో కనీసం అధికారులు కన్నెత్తి కూడా చూడ లేదని విమర్శలున్నాయి. మల్లారం రోడ్డులోని కట్టుకాలువ పక్కన గల కాలనీలో సైతం సీసీ రోడ్డు, డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



డ్రైనేజీ లేక రోడ్డుపై నిలిచిన మురుగునీరు

ఇంటికి వెళ్లాలంటే నరకయాతనే

రంజిత్‌కుమార్, వరలక్ష్మికాలనీ, వేములవాడ



మేము ఇళ్లు నిర్మాణం చేసుకుని సుమారు ఐయేళ్లు అవుతోంది. ఇప్పటి వరకు కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులు లేవు. వర్షకాలం వస్తే రోడ్డు నుంచి ఇంటికి వెళ్లాలంటే నరకయాతన పడుతున్నాం. నడుచుకుంటూ వెళ్లేందుకు కూడా వీలులేకుండా బురదమయంగా మారుతోంది. అప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

ప్రభుత్వానికి నివేదిక పంపించాం

అన్వేష్, మున్సిపల్ కమిషనర్, వేములవాడ

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాం. శివారు కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు నిర్మాణం చేపడుతాం. ప్రభుత్వం నుంచి నిదులు మంజూరు కాగానే అభివృద్ధి పనులు చేపడుతాం. వార్డుకు 10 లక్షల సీసీ రోడ్డు, డ్రైనేజీకి నివేదిక పంపించాం.

అనారోగ్యం బారిన పడుతున్నాం

సాయి, వరలక్ష్మికాలనీ, వేములవాడ



ఎన్నో ఏళ్లుగా కాలనీలో నివాసం ఉంటున్నాం. కాలనీలో కోనాయపల్లి వెళ్లే ప్రధాన రోడ్డు నుంచి వరలక్ష్మికాలనీకి వచ్చే రోడ్డుకు వందల ఇళ్లు ఉన్నాయి. అయినప్పటికీ సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మించకపోవడం ఇబ్బందికరంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలి


బ్రాహ్మణపల్లిలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

పెద్దపల్లి రూరల్ అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లిలో నిర్మాణాలు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మించుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి రూస్సీ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్ల కార్యవర్గం


కనుకయ్య, నరేష్

పెద్దపల్లి రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అనుబంధ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయూ మండల 4వ మహాసభలు పెద్దపల్లి మండల కేంద్రంలో నిర్వహించగా కమిటీని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు సమక్షంలో ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షుడిగా మామిడిపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడిగా కనుకయ్య, ప్రధాన కార్యదర్శిగా జంగపల్లి నరేష్, కోశాధికారిగా అశోక్, ఉపాధ్యక్షులుగా ముస్తాఫా, సిలువేరి నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా మల్లేష్, దుర్శేట్టి రాజేశం, కమిటీ సభ్యులుగా శ్రీకాంత్, బాలరాజు, గుండేటి ప్రభాకర్, నీలి స్వప్న, శంకరమ్మ, కొత్త శ్రీధర్, బుర్ర రమేష్, కోట అరవింద్, ఇజ్రాయిల్, శ్రీనివాస్, సంపత్, ప్రణయ్, నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చదరంగం పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

సుల్తానాబాద్, అక్టోబరు13(ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి చదరంగ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైంది. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చదరంగ పోటీలు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో ఇండియన్ పబ్లిక్ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని అన్విత అండర్ 14 విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించింది. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినిని అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ, సతీష్, మమత పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ యాజమాన్యం సోమవారం నిర్వహించింది. హైదరాబాద్‌కు చెందిన మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ రవికిరణ్ విద్యార్థులు, పోషకులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, చిన్నారులు ఏదైనా ఇబ్బంది కలిగినపుడు తల్లిదండ్రులతో పంచుకోవాలని, మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించాలని సూచించారు. తల్లిదండ్రులు కేవలం ర్యాంకులు అంటూ విద్యార్థులపై ఒత్తిడి చేయవద్దని, మార్కులు సాధించిన వారితో పోల్చి చిన్నచూపు చూడడం వంటివి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఆటలు ఆడేలా పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్‌కుమార్, ప్రిన్సిపాల్ మానస తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

సుల్తానాబాద్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): ఆశ్వియుజ బహుళ సప్తమి ఆర్ద్ర నక్షత్రం సందర్భంగా పట్టణంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సోమవారం శివుని జన్మ నక్షత్రం కావడంతో ప్రత్యేక పూజల్లో భాగంగా ఆలయాల్లో పలురకాల నైవేద్యాలు సమర్పించినట్లు ఆలయ పూజారులు వల్లకొండ మఠం పండితులు మహేష్ రజిత, పారువెల్ల రమేష్, కళ్యాణి, అశోక్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, నూగురి వెంకటేశ్వర్లు, నగునూరి శ్రీనివాస్, అయిల్ల రాజశేఖర్ సరిత, రాజేశం రాజేశ్వరి, కొమురవెల్లి అంజన్న కరుణ, బాస్కర్, హాసిని, ఓదెలు, భూపతి శోభా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఓదెల, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలనూర్‌లో సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి గ్రామంలోని మృతుల కుటుంబాలను పరామర్శించారు. మాజీ సర్పంచులు ఖైరున్నీసా తాజ్, మాటూరి వెంకటస్వామి, నాయకుడు సదయ్య తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు నివాళి


నివాళులర్పిస్తున్న ఎంపీడీవో, అధికారులు

పెద్దపల్లి రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) ఉపాధిహామీ పథకంలో విధులు నిర్వహించే ఉద్యోగులు మృతి చెందగా సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ రవి, ఏపీవో రమేష్‌బాబు, జిల్లా ఉపాధిహామీ ఉద్యోగుల సంఘం చైర్మన్ వెంకటేష్ గౌడ్, ఈజీఎస్ జేఈ రాజయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు సుజాత, సురేష్, దివ్య పాల్గొన్నారు.

గుండా మల్లేష్‌కు ఘన నివాళి



గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

గోదావరిఖని, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): అలుపెరుగని పోరాట యోధుడు గుండా మల్లేష్ వర్ధంతి భాస్కర్ భవన్‌లో సోమవారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, కామ్రేడ్ గౌతం గోవర్ధన్, ఆర్‌జీ-1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. గుండా మల్లేష్ సీపీఐ శాసనసభ్యులుగా నాలుగుసార్లు గెలిచి ప్రజాసమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. నగర కార్యదర్శి కే కనకరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మడికొండ ఓదేమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య, జిల్లా సమితి సభ్యులు మాటేటి శంకర్, టీ రమేష్ కుమార్, నాయకులు పడాల కనకరాజ్, గండి ప్రసాద్, వెంకటరెడ్డి, ప్రభుదాస్, మానాల శ్రీనివాస్, జగన్, ఆసాల నవీన్, సాయన్న పాల్గొన్నారు.

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం


సుల్తానాబాద్‌లో స్వయం సేవకుల ర్యాలీ

సుల్తానాబాద్, అక్టోబరు13(ఆంధ్రజ్యోతి): వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా చుక్కలదేవిపల్లి శాఖ ఆధ్వర్యంలో వైశ్యభవన్‌లో వేడుకలు నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొని మురళి ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశ వ్యాప్తంగా విస్తృతశాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి, హిందూత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోనే అనేక దేశాలలో పని చేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధికి హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతీ కుటుంబంలో పాటించాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటా జనజాగరణ చేపడుతామన్నారు. జిల్లా సహకార్యవర్గ నాగరాజు, జిల్లా సేవా ప్రముఖ పుట్ట సదయ్య, కండ కార్యవా బొమ్మ దినేష్, కండసేవ ప్రముఖ గంధం రాజేష్, సామల రాకేష్ తది తరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు సుల్తానాబాద్ పట్టణం లోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. హిందువుల ఐక్యతను చాటే నినాదాలు చేశారు.

రిక్రియేషన్ క్లబ్ కార్యవర్గం


కొట్టె సదానందం

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ప్రధాన కార్యదర్శిగా కొట్టె సదానందం, ఉపాధ్యక్షుడిగా జనార్దన్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిషన్‌రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా ఎడ్ల మహేందర్, కోశాధికారిగా కేశెట్టి వేణు, కార్యవర్గ సభ్యులుగా అల్లెంకి మారుతి, అక్కపాక మారుతి, మహేందర్, బండ లింగారావు, కృష్ణమూర్తి, వీరేశ్వర్‌రావు, రవీందర్, సదానందంలను ఎన్నుకున్నారు.

రేపు దేవునిపల్లి జాతర దుకాణాల వేలం

పెద్దపల్లి రూరల్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): దేవునిపల్లి లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు నవంబరు 2 నుంచి 13 వరకు జరగనున్నాయి. ఈనెల 15న జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ముద్దసాని శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100 చెల్లించి దరఖాస్తు ఫారం నింపి ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈవో తెలిపారు.

స్వశక్తి సంఘాలు, వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అరుణశ్రీ

కోల్‌సిటీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రామగుండం కార్పొరేషన్‌లో స్వశక్తి సంఘాలకు, వీధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలను మంజూరు చేయనున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ జే అరుణశ్రీ చెప్పారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పట్టణ స్థాయి బ్యాంకు అధికారుల కమిటీ(టీఎల్‌బీసీ) సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీనియార్టీ ప్రాతిపదికన స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ, వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి రుణాలను మూడు విడుతలలో మంజూరు చేయాలని కోరారు. లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు రుణ ప్రక్రియ పూర్తి చేయడానికి అనుకూలంగా ఉండడం కోసం బ్యాంకులో లబ్ధిదారులు డాక్యుమెంట్లు సకాలంలో సమర్పించాలని కోరారు. రుణాలను రికవరీ చేయడంలో బ్యాంకు అధికారులకు సీఓలు, ఆర్‌పీలు సహకరించాలని, ప్రభుత్వం విధించిన లక్ష్యం ప్రకారం రుణాల మంజూరుకు బ్యాంకు అధికారులు సహకరించాలని కోరారు. స్వశక్తి సంఘాలు, వీధి వ్యాపారులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడేందుకు వ్యాపార యూనిట్లు స్థాపించుకునే దిశగా ప్రయత్నించాలని కోరారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేష్, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, మెప్మా టీఎంసీ మౌనిక, బ్యాంకు అధికారులు శ్రావణ్ కుమార్, కిషన్‌రెడ్డి, నిషాని రూ, విష్ణు కుమార్, స్వాతి, ప్రియదర్శిని, నరేష్, లవ కుమార్, వెంకటి, శమంత, ఊర్మిళ పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి కల్చరల్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ట్రినిటి విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, ట్రినిటి ఫౌండర్ దాసరి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు, తల్లితండ్రులకు పలు సూచనలు, సలహాలు అందించారు. తమ కళాశాల ద్వారా పలువురు విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌ను అందుకున్నారని తెలిపారు. 40 ఏళ్లుగా మారుమూల ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు సేవలందిస్తూ, ఎంతో మంది జీవితాలను స్థిరపడేలా చేశామని తెలి పారు. విద్యార్థులు మొదటి రోజు నుండే ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, నూతన సాంకేతికను అందిపుచ్చుకుంటూ క్రమశిక్షణతో ముందడుగు వేయాలని అన్నారు. తల్లితండ్రులు కూడా విద్యార్థుల చదువులను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే పలు నాలెడ్జ్, ఇండస్ట్రియల్ విజిట్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ తదితర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ మణి గణేషన్, ఏఓ సురేష్ రెడ్డి, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, ఎంబీఏ విభాగాధిపతి ఆరీఫ్, రాంమోహన్ రెడ్డి, సీనియర్లు వర్ష రమేష్, శ్రీలత, సాయి శ్రావణి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

కమాన్‌పూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని విజయ క్లినిక్‌లో సోమవారం డాక్టర్ విజయ్ కుమార్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలువురికి 2డి ఎకో, ఈసీజీ పరీక్షలు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్, సభ్యులు, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు లోకేష్, హర్షిత్‌లతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

సరుకుల ధరలు పెంచడం హర్షణీయం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లింగమూర్తి

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాలకు సరఫరా చేసే సరుకుల ధరలను పెంచడం హర్షనీయమని తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి, కోశాధికారి భాస్కర్ అనిల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగపురి మనోహర్ తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వసతి గృహాల సప్లైదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఇతర అధికారులకు విన్నవించామని పేర్కొన్నారు. జూన్ నుంచి వసతి గృహాలకు క్యాటరింగ్ కిరాణ, చికెన్, మటన్, కూరగాయలు పాత రేట్లతోనే వేస్తున్నామని దానివల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని ప్రభుత్వానికి తెలిపామన్నారు. సరుకుల రేట్లు పెంచినందుకు ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథనిరూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుట్టపాకలో మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు స్మారకంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోమవారం ప్రారంభించారు. గ్రామస్థులు, ప్రయాణికుల సౌలభ్యం కోసం శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ఏర్పాటు చేయడంపై మంత్రి శ్రీధర్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన మాజీ సర్పంచ్ కొత్త రమ, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌లను అభినందించారు. అనంతరం గ్రామంలో జరిగిన సభలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ నేతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంథని, (ఆంధ్రజ్యోతి): పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోమవారం పరామర్శించారు. పట్టణంలో ఇటీవల మృతి చెందిన బొంద్యాలు కుటుంబాన్ని, మండలంలోని విలోచవరంలో మృతి చెందిన రాగం సాంబయ్య కుటుంబాన్ని, గద్దలపల్లిలో అక్కపాక గణేష్, అడ్డూరి వెంకటలక్ష్మి, చిత్తారి లక్ష్మి, కొయ్యల శ్రీకాంత్, ఈటపల్లి భాయ్యలు మరణించగా వారి కుటుంబాలను మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శించారు. ఆయన వెంటన కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

గర్భిణులకు పోషకాహారంపై అవగాహన


పత్తిపాక అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన

ధర్మారం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): పోషకాహారంతోనే విద్యార్థుల్లో శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని ఐసిడియస్ సూపర్‌వైజర్ బ్లాండిన అన్నారు. పోషణ మాసం పురస్కరించుకొని పత్తిపాకలోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనతతో పాటు బరువు లోపాలు ఉన్నాయన్నారు. పండ్లు, తాజా కూరగాయలు రోజు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, ఎంఎల్‌హెచ్‌పి శ్రీలత, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడి టీచర్లు ఎన్.వరలక్ష్మి, ఏ.వినోద, టి.పద్మ, ఏ.దేవేంద్ర, ఆశా కార్యకర్తలు జలజ, సరిత, గంగాదేవి, బాలింతలు, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

15న బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

సుల్తానాబాద్, అక్టోబరు13(ఆంధ్రజ్యోతి): బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా యూత్ ఆఫీసర్ వెంకటరాంబాబు, టోర్నీ నిర్వాహకులు మహేష్ తెలిపారు. ఈ నెల 15, 16 తేదీల్లో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సుల్తానాబాద్, జూలపల్లి మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ, 400 మీటర్ల రన్నింగ్, షార్ట్‌పుట్, షటిల్, బ్యాడ్మింటన్, చెస్ పోటీలు ఉంటాయని, 15 నుంచి 29 ఏళ్ల యువకులు పోటీలకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల యువకులు ఈ నెల 14న సాయంత్రం 5 గంటల లోగా పేర్లను 7993604489, 7702360978 నెంబర్లలో నమోదు చేసుకోవాలని నిర్వాహకులు మహేష్ తెలిపారు.

అమరుల త్యాగాలపై హేళన సరికాదు

గోదావరిఖని, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): సమాజంలో కుల వివక్ష, ఆధిపత్యం, దోపిడీ లేని సమాజం కోసం ప్రజలు పోరాటం చేస్తున్నారని, కానీ కొందరు కుట్రలు చేసి అమరుల త్యాగాలను హేళన చేస్తున్నారని సింగరేణి కార్మిక సమాఖ్య(సికాస) కార్యదర్శి అశోక్ ఒక ప్రకటనలో విమర్శించారు. జగిత్యాల జైత్రయాత్ర కాలం నుంచి సింగరేణిలో ఉద్యమాలకు సైరన్ మోగించారని, సికాస ప్రారంభమైన 1982 నుంచి కార్మికోద్యమం దేశంలోని అన్నీ బొగ్గుల ఉద్యమాలకు ఆదర్శమైందన్నారు. సికాస నిర్వహించిన పోరాటాలకు అండగా నిలిచి 36మంది రక్తతర్పణం చేశారని, సింగరేణి కార్మికుల పోరాట చరిత్ర వేణుగోపాల్‌కు తెలియంది కాదన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నామని, ఓటమి విజయానికి తల్లిలాంటిదని, ఉద్యమాల్లో పోరాటాలు, స్థల మార్పిడి ఉంటుంది కానీ, ఆత్మసన్యాసం ఉండదన్నారు. వేణుగోపాల్ గుంపు కడుతూ పార్టీలో గందరగోళం సృష్టిస్తున్నాడని, తప్పుడు ఆలోచన విధానాలను మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అదనపు కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయాలి


వినతి పత్రం ఇస్తున్న రైతులు

సుల్తానాబాద్, అక్టోబరు13(ఆంధ్రజ్యోతి): మండలంలోని కదంబాపూర్‌లో ప్రస్తుత ధాన్యం సీజన్‌కు అదనంగా మరో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు సోమవారం అధికారులకు వినతి పత్రం అందించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వేణుతోపాటు ఇతర జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సుల్తానాబాద్‌లో సహకార సంఘం సీఈఓ బూరుగు సంతోష్‌కు వినతి పత్రాలు ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. రైతులు మాట్లాడుతూ గ్రామంలో 2300 ఎకరాల్లో వరి పండిస్తారని తెలిపారు. యేటా రెండు పంటలు వేస్తున్నారని, కొనుగోలు కేంద్రం సరిపోవడం లేదని, మరొకటి ఉంటే రైతులకు కొనుగోలు సమయంలో జాప్యం ఉండదని వారు తెలిపారు. రాజీవ్ నగర్‌లో అదనంగా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. నాయకులు కడారి సునీల్, గోన్నుకుల రాజయ్య, కొమురయ్య, మీసా సంతోష్, రాజయ్య, తొంటి బీరయ్య, గోన్నుకుల తిరుపతి, కలే గంటయ్య, గోన్నుకుల జగ్గయ్య, ఐలయ్య, ఎలుకపెల్లి శంకర్, ఓదెలు, పాల్గొన్నారు.

డీసీసీ పదవికి పోటాపోటీ..!

(5వ పేజీ తరువాయి)

నియామకాలను ఏడాది క్రితమే చేపట్టాలని నిర్ణయిం చినప్పటికీ వివిధ కారణాలతో వాయిదా వేస్తూ వస్తున్నారు. దీంతో డీసీసీ నియామకాలపై ఆ పార్టీ నాయకులు ఆశలు వదులుకుని స్థానిక సంస్థల ఎన్నిక లపై దృష్టి సారించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గత నెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయగా ఈ నెల 9న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ పార్టీ ఈ నెలాఖరులోగా డీసీసీ అధ్యక్షులను నియమించేందుకు పరిశీలకులను నియమించింది.

- డీసీసీ పదవికి పలువురు నాయకులు తీవ్రంగా పోటీ పడుతున్నారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి మాజీ జడ్పీటీసీ సభ్యుడు గోపగాని సారయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మంథని నియోజకవర్గం నుంచి మాజీ జడ్పీటీసీ సభ్యుడు చొప్పరి సదానందం, పార్టీ సీనియర్ నాయకులు తొట్ల తిరుపతియాదవ్, శశి భూషణ్ కాచే, రామగుండం నియోజకవర్గం నుంచి మహంకాళి స్వామి, పాతుపెల్లి ఎల్లయ్య, నూర సమ్మయ్య తదితరులు పోటీ పడుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని పట్టణంలోని విద్యానగర్, గాంధీనగర్, అర్జున్ స్ట్రీట్ హౌస్ ఏరియాలో రోడ్డు వెడల్పులో భాగంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడు తుందని గోదావరిఖని ట్రాన్స్‌కో వెస్ట్ సెక్షన్ ఏఈ నారాయణ తెలిపారు. కొత్తగా విద్యుత్ లైన్ల ఏర్పాటుతో విఠల్‌నగర్, భగత్‌సింగ్‌నగర్, పైవింక్లయిన్ ఏరియా, 7ఎల్‌ఈపీ, సిక్ హాస్పిటల్, పరుశరాంనగర్, జవహర్‌నగర్, తిలక్ నగర్‌లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రేపు మేడారానికి ప్రత్యేక సర్వీసు

కళ్యాణ్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని బస్టాండ్ నుంచి బుధవారం మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు ప్రత్యేక బస్సు సర్వీస్‌ను నడుపుతున్నట్లు గోదావరిఖని డిపో మేనేజర్ ఎం నాగభూషణం తెలిపారు. సర్వీస్ గోదావరిఖని బస్టాండ్ నుంచి బయలు దేరి మేడారం, రామప్ప, లక్నవరం, బోగేతా వాటర్ ఫాల్స్‌ను సందర్శించి తిరిగి రాత్రి గోదావరిఖనికి చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్ర ప్యాకేజీ పెద్దలకు రూ.900, పిల్లలకు రూ.700చార్జిని నిర్ణయించినట్లు, వివరాలకు 7013504982, 7382847596 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారానికి 'ప్రయాస్'


పీపీవో ఆర్డర్లను ఎస్ఓటూ జీఎంకు అందజేస్తున్న సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్లు



గోదావరిఖని, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): సీఎంపీఎఫ్ పెన్షన్ దావాల తక్షణ పరిష్కారానికి సీఎంపీఎఫ్ ఆధ్వర్యంలో 'ప్రయాస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో ఎస్ఓటూ జీఎం చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్లు హరి పచౌరి, కె గోవర్ధన్ పాల్గొన్నారు. 825 రివైజ్డ్ పీపీఓ ఆర్డర్లను ఎస్ఓటూ జీఎంకు అందజేశారు. ఎస్ఓటూ జీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్‌జీ-1 ఉద్యోగులకు సంబంధించిన సీఎంపీఎఫ్ నెంబర్ అలాట్ మెంట్, పదవి విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి మాట్లడుతూ సింగరేణి ఉద్యోగులకు సంబంధించి ఎలాంటి జాప్యం లేకుండా సీఎంపీఎఫ్‌ను త్వరితగతిన బొగ్గు మంత్రిత్వశాఖకు పంపిస్తున్నట్టు, ఏరియా జనరల్ శాఖ సంబంధించిన పెండింగ్ పెన్షన్ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. నవంబర్ నెలలో అందరు కూడా పెన్షన్ కొరకు జీవన్ ప్రమాణ్ చేయాలని తెలిపారు. పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, ఫిరోజ్ ఖాన్, గనుల సంక్షేమ అధికారులు గణేష్, శ్రీనివాస్, రవీందర్, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): ఓసీపీ-3 ప్రాజెక్టులో సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఏఐటీయూసీ పిట్ కమిటీ పీఓ, మేనేజర్లకు వినతిపత్రాలను అందజేసింది. క్వారీ రోడ్లు పూర్తిగా పాడైందని, సరిపడా డోజర్లు గ్రేడర్లు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్టు తెలిపారు. డంపర్లలో ఏసీలు పని చేయడం లేదని, పైలట్ క్వారీలో లైటింగ్ లేక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని వివరించారు. సమస్యలను పరిష్కరించిన తర్వాతే సేఫ్టీ కమిటీ కానీ మైన్స్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎల్ ప్రకాష్, ఎం మహేందర్, శ్రీనివాసరెడ్డి, మురళి, రమేష్, జీ వెంకటేష్, రాజ్‌కుమార్, పోచన్న, వేణు, వెంకటేష్, ఉన్నారు.